క్లుప్తంగా

మొక్కలు నాటి సంరక్షించాలి

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి. రామాంజులరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రజిత, కత్తుల కుమార్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరి : రేషన్ డీలర్ల హక్కుల సాధన కోసం ఈ నెల 24న పటాన్‌చెరులో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, కోశాధికారి ఉమా దర్శన్‌రెడ్డి,మండల అధ్యక్షుడు గంగదేవి మహేష్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

వలిగొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వేంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన అండర్ 14, బాల, బాలికల మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్వామిరాజ్, చండీదాస్, మల్లేశం, మహేష్, సంధ్యారాణి, రాంప్రసాద్, జయరాణి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, మీసాల గణేశ్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాంకుంట్ల బస్వయ్య, కంజర్ల గణేశ్, దాసరి నర్సింహ, యాదగిరి, సుక్క జంగయ్య, కలకొండ లింగస్వామి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభు త్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కార్మికులకు వ్యతిరేకంగా మోదీప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు సంబంధించిన పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నల్ల చట్టాలను తెచ్చిన సెప్టెంబర్ 23ను చీకటి దినంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పద్మ సుదర్శన్, ఇక్కిరి కుమార్, సత్యనారాయణ, వెంకటేష్, గోపాల్ రెడ్డి, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అన్నారు. సోమవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే లేబర్ కార్డు వ్యవస్థని కేంద్ర ప్రభుత్వం ప్రవేట్‌పరం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, నాగరాజు, వెంకటేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. పద్మశాలీ కులస్తుల సహకారంతో సేకరించిన రూ.24 వేల నగదును సోమవారం మృతుడి కుటుంబానికి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో లు పోచం కన్నయ్య, పోచం భిక్షపతి, రవీందర్, గుండు ప్రసాద్, వంగరి రాములు, వేముల నర్సయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన బోదాసు బుచ్చి మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుమారుడు సూర్యప్రకాశ్ స్నేహితులు సోమవారం రూ. 19 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజి ,శేఖర్, రమేష్, మధుసూదన్ , భవాని, గణేష్ ,హేమలత, సత్యలక్ష్మి ,రేణుక ,సుజాత ప్రకాష్ ,సత్తిరెడ్డి ,ప్రవీణ్, రాఘవేంద్ర ,లింగస్వామి, శ్యామ్ ,ఉపేందర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలో బండసోమారం గ్రామ సభ్యులు నల్లమాసు మహేందర్ మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి రూ.30 వేలను పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మినర్సింహ రెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బూర్గు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, సీఈఓ దంతూరి నర్సింహ, నల్లమాస రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన సెయింట్ ఆన్స్ స్కూల్ బస్సు డ్రైవర్ ముత్యాల కుమార్ మృతిచెందాడు. ఆ పాఠశాల కరస్పాంటెండెంట్ మరియన్న సోమవారం ముత్యాల కుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎంపీటీసీ దుంప వెంకటేష్, సుజాత దంపతులు రూ.10వేలు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ రూ.5వేలు, కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

వంతెన పనులు పూర్తయ్యేదెప్పుడో..?

- 2022 ఫిబ్రవరిలో చిన్నేరువాగుపై హైలెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన
- రెండేళ్లుగా నిర్మాణ పనుల్లో జాప్యం
- పిల్లర్ల దశలోనే నిలిచిన పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నందనం- సిరివేణికుంట గ్రామాల మధ్య పిల్లర్ల దశలో నిలిచిన హై లెవల్ వంతెన పనులు

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని నందనం - సిరివేణికుంట మధ్యగల చిన్నేరు వాగుపై చేపట్టిన హైలెవల్ వంతెన నిర్మాణ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి. 2022లో ఫిబ్రవరిలో రూ.4 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించి రెండున్నరేళ్లవుతున్న బ్రిడ్జి పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయి. గతంలో వాగులో నీటి ప్రవాహం ఉందని చెప్పి పలుమార్లు నిర్మాణ పనులు ఆపేశారు. కాగా ప్రస్తుతం వాగులో ఎలాంటి నీటి ప్రవాహం లేకపోయినా వంతెన నిర్మాణం పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఎన్నో గ్రామాల ప్రజలకు ఉపయోగమైన ఈ వంతెన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటు..

నందనం-సిరివేణికుంట గ్రామాల ప్రజలు నిత్యం ఈ వాగు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన నిర్మాణం కోసం తవ్వకాలు జరపడంతో గతంలో వాగు నుంచి ఉన్న రోడ్డంతా అధ్వానంగా తయారైంది. దీంతో వాగొస్తే ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. వాగు నుంచి ఉన్న రోడ్డంతా ధ్వంసమవడంతో వాహనాలు వెళ్లే పరిస్థితి కూడా లేకుండా పోయింది. సిరివేణికుంట మాజీ సర్పంచ్ పడాల అనితా వెంకటేశ్ తన సొంత నిధులతో వాగు నుంచి తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చే శారు. ప్రస్తుతం ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన పూర్తయి తే భువనగిరి మండలంతో పాటు బీబీనగర్, వలిగొండ మండలాలకు చెందిన పలు గ్రామాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

వంతెన పనులు పూర్తి చేయాలి



వంతెన నిర్మాణ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి. వాగు వస్తే ఇరు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇప్పటికైనా స్పందించి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

– నాగెల్లి రమేష్ గౌడ్, నందనం

ఇబ్బందులు పడుతున్నాం



వంతెన నిర్మాణ పనులు పనులు త్వరితగతిన పూర్తి చేయక పోవడంతో ఇ బ్బందులు పడుతున్నాం. వంతెన పనులు పూర్తయితే ఎన్నో గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

– వెలువర్తి శ్రీకాంత్, మాదారం

త్వరలో పనులు ప్రారంభిస్తాం

వంతెన నిర్మాణానికి నిధులున్నాయి. గతంలో వాగు ప్రవహిస్తుండడంతో పలుమార్లు వంతెన పనులు ఆపేశాం. వాగులో కొంత వరద నీరు ఉన్నందున పనులు ప్రారంభించడం లేదు. వర్షాకాలం పూర్తవగానే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

– ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరు : చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఎలా ఉందని.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ నిరంజన్‌వలీ, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగూడూరు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనం ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరజన్ రెడ్డి, ఎంపీడీఓ శంకరయ్య, విద్యుత్ ఏడీ బాలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, బాలెంల విద్యాసాగర్, ఆర్‌ఐ శ్రీనివాస్ ఎంపీఓ ప్రేమలత, ఏఓ పాండురంగాచారి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

మండలంలోని మానాయికుంట, గట్టుసింగారం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీను, శ్రీనివాస్, వీరయ్య, యాదయ్య, లక్ష్మినర్సయ్య, నరసింహ, సోమయ్య, శాంతి కుమార్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

మోత్కూరు : ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైఆర్‌జీ కేర్ ఎల్‌డబ్ల్యూస్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమాభిమానాలతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కూరెళ్ల కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంత మంది రైతులకు రూ. 2లక్షల రుణమాఫీని చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ కాక రైతులు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా ఇంత వరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అనంతరం ఓల్డ్ సీటీలో నెలకొల్పిన గణనాథుడి వద్ద పూజలు నిర్వహించారు. అనారోగ్యంతో మృతి చెందిన బూడిద రవి కుటుంబాన్ని, మండలంలోని పల్లెపహాడ్‌లో మృతి చెందిన మాజీ ఉప సర్పంచ్ సుగురు సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, మాజీ ఎంపీపీ కాలె మల్లేశం, కోరె వెంకన్న, వెంకటేష్, సోలిపురం ఉపేందర్‌రెడ్డి, మామిడి శ్రీనువాస్‌రెడ్డి, రంగారెడ్డి, సుంచు నాగరాజు, మాద సత్తయ్య ఉన్నారు.

మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న 'స్వచ్ఛతా హీ సేవ'



భువనగిరిటౌన్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది



యాదగిరిగుట్ట : యాదగిరిపల్లిలో ఎస్‌హెచ్‌ఎస్ ఆకారంలో నిల్చున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో చేపట్టిన స్వచతా హీ సేవా కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ పార్క్ పరిసరాలను శుభ్రం చేసి పార్కులో మొక్కలు నాటారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం వాల్ పెటింగ్ రాశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, రజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

యాదగిరిగుట్ట : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం యాదగిరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులంతా పాఠశాల ఆవరణలో స్వచ్ఛత హీ సేవ ఆకారంలో నిల్చున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలోని మల్లిఖార్జున హైస్కూల్ విద్యార్థులకు స్థానిక మహారాష్ట్ర బ్యాంకు ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి, బ్యాంకు మేనేజర్ ఉజ్జినయ్య, ప్రిన్సిపల్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

గుండాల : గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ దేవికకు సోమవారం పలువురు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నిధులు లేక రోజువారి పనులు నిర్వహించలేకపోతున్నామన్నారు. కేంద్రం,రాష్ట్రం ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.దయాకర్ రెడ్డి, ధనుంజయ్, బాలలక్ష్మి, విజయ, ప్రియాంక, మౌనిక, నాగరాజు, ఎండీ.నూరొద్దీన్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గా భవాని సంరక్షణను ప్రభుత్వమే చూడాలి

భువనగిరిటౌన్ : మండలంలోనిల చందుపట్ల గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు చాట్ల దుర్గా భవాని సంరక్షణను ప్రభుత్వమే చూడాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతు కే జండగే కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ, మచ్చ ఉపేందర్, సింగారం రమేష్, కరుణాకర్, కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం తగదు'

యాదగిరిగుట్ట: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్ అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఓడిపోయిన భ్రమలో ఉండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మదర్‌డైయిరీ పై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, జీవన్‌రెడ్డి, బొజ్జ సాంబేష్, ఎరుకల హేమేందర్, గౌళికార్ రాజేష్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



సభ్యత్వం నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చల్లా మహేందర్‌గుప్తా అన్నారు. మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, చెరుకు వెంకటేశం, బీజే పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

బీబీనగర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల భోజన విరామం సమయంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమాల్లో ముక్కెర్ల యాదయ్య, సుదర్మారెడ్డి, నర్సిరెడ్డి, రమేష్, యశోధర, ప్రకాష్‌రాజు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'సేవా మహా యజ్ఞం'



ఆత్మకూరు(ఎం) : ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద స్వచ్ఛ భారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి పరిసరాలను శుభ్రం చేశారు. మహాయజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, నాగం సత్తిరెడ్డి, లోడి వెంకటయ్య పాల్గొన్నారు.

వలిగొండ : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా మహాయజ్ఞం కార్యాక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్ , మందడి రంజిత్ రెడ్డి, నాగరాజు, వెంకటేశం, ఆమనగంటి శివ, పాటి వెంకటరెడ్డి, రేగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా మహా యజ్ఞం కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. సందర్భంగా పీహెచ్‌సీ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, మల్ల అశోక్, ఆలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు, శనిగరం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బాలామృతం తినిపించాలి



భువనగిరిరూరల్ : అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

భువనగిరి రూరల్ : చిన్నారులకు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని డాక్టర్ తులసి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రఫుల్లాదేవి అన్నారు. సోమవారం మండలంలోని చందుపట్ల అంగన్‌వాడీ కేంద్రం–1లో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సునిత, శోభ, ఆశ కార్యకర్త సంధ్య, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, తల్లులు అనిత, జ్యోతి, సరిత, మౌనిక, ఆయమ్మ, సంతోష పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు మోత్కూరు సీడీపీఓ జ్యోత్స్న పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్.జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పి ఎడ్ల దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



భువనగిరి రూరల్ : పత్తి చేను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పర్యటించారు. రైతులతో సమావేశమై పంటల సాగులో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. చీడ, పీడల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు అనిల్ కుమార్, మమత, ఏఈఓ సంధ్య, కార్యదర్శి కృష్ణ, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

యాదగిరిగుట్ట: రైతులంతా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని యాదగిరిగుట్ట ఏడీఏ శాంతి నిర్మల అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లిలో రైతుల పంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధారాణి, ఏఈవో విరన్ కుమార్, ప్రణయ్‌రెడ్డి, రైతులు తాళ్ల రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలీ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు బండారు జంగయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిట్ట లక్ష్మమ్మ భర్త మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం మల్లారెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, లింగయ్యగౌడ్, పాండు, అంజయ్య, సతీష్, శ్రీరాములు, నర్సింగ్ రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిప సామ పాండురంగారెడ్డి ఇటీవల మృతి చెందాడు. టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, ఎండీ బురాన్, వెంకటేష్, నర్సింహ, నర్సిరెడ్డి, ప్రశాంత్, జహంగీర్, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై పంపొద్దని వినతి

రామన్నపేట : మండలంలోని నీర్నెముల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపించొద్దని కోరుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు ఉన్నారు.

ఏటీఎంను వినియోగంలోకి తీసుకురావాలి

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆరు నెలలుగా పనిచేయకుండా ఉన్న ఏటీఎంకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ సీపీఎం మండలకమిటీ సభ్యుడు, మాజీసర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి సోమవారం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆవనగంటి నాగేష్, ఉపేందర్, స్వామి, లింగస్వామి, కరె కంటి మల్లయ్య, ఆగు నర్సింహ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

గుండాల : మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కోరుతూ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు దేవనబోయిన లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట ఆవుల సురేందర్, వంగూరి అనిల్, మాజీ ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, నాగరాజు తదితరులున్నారు.

సమస్యలపై ఉద్యమించాలి

చౌటుప్పల్ రూరల్: ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో పార్టీ గ్రామ మహా సభను సోమవారం నిర్వహించారు. అనంతరం సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా పల్చం శంకరయ్య, సహాయ కార్యదర్శిగా బందెల ఈశ్వర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు రాగీరు కిష్టయ్య, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, పల్లె మధుకృష్ణ, నాయకులు పున్న లక్ష్మయ్య, కోమటి గోవర్ధన్,దూసరి వెంకటేష్,ఉప్పు భద్రయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జీఓ నంబర్ 25ను రద్దుచేయాలి

అడ్డగూడూరు : జీఓ నంబర్ 25ను రద్దుచేయాలని జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మైలారం సత్తయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.హన్మంతు, ఉప్పు నరేందర్ ,ఎస్ నిరంజన్, నరేష్, షబానా పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

మోత్కూరు : పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రాగిబావి గ్రామంలో జరిగిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎన్నం వెంకట్ రెడ్డి, పసునూరు చంద్రారెడ్డి, పానుగుల్ల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి, ఎన్నం కళమ్మ, వెంకటమ్మ, పానుగుల్ల లక్ష్మి, అండాలు, పిట్టల చంద్రయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. భువనగిరిలోని సుందరయ్య భవనంలో సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాగరాజు కార్తీక్ భవాని శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

రామన్నపేట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. సోమవారం నీర్నెము గ్రామంలో జరిగిన ఆ పార్టీ గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా నాగటి అంజయ్య, సహాయ కార్యదర్శిగా బోయిని రామచంద్రంను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, నాగటి ఉపేందర్, బోయిని ఆనంద్, బండ జగన్మోహన్‌రెడ్డి, నాగటి లక్ష్మణ్, మహేష్, నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

పగిలిన 'భగీరథ' పైప్‌లైన్

రామన్నపేట : రామన్నపేట శివారులో సోమవారం మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలింది. నీరు ఎగిసి పడుతూ ఫౌంటెయిన్ తలపించింది. గంటపాటు నీరు వృథాగా పోయింది. దీంతో రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు తడిసిముద్దయ్యారు. అనంతరం పైప్‌లైన్ వచ్చే నీటి సరఫరాను నిలిపివేయడంతో దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాలకు నీటి సరఫరా బందయ్యింది.



రామన్నపేట సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి ఎగిసిపడుతున్న నీరు